# తెలిసిన నిజం

రచన : శ్రీ పప్పు చిట్టిదాసు

నమస్కారం, అనన్న... నాన్నా!

ఎవరో పిలుస్తున్నారు. నూతిలోంచి వచ్చినట్టుంది కంఠం. ఎరిగిన గొంతులావుంది. ముష్టివాడు మాత్రం కాడు.

నా గదిలోనే నున్నాను. ఆలోచనలన్నీ క్రొత్త స్కూటరు మీద. అది తారురోడ్డు మీద. ఎంతదూరం వెళ్ళాలన్నది తేలలేదు. ఆ పిలుపుతో అన్ని ఆలోచనలు ఆగిపోగా—

ఎవరూ! ఎవరు కావాలి? వీధిలోనికి వచ్చాను. ఓ వ్యక్తి ఎరుగుదును వీరబ్రహ్మం!

నా కళ్ళను నేనే నమ్మలేక పోయాను. అతడు వీరబ్రహ్మమా? పాపం! సుస్తీపడ్డాడేమో! కళ్ళూడ లేదు కానీ, డొక్కకిబ్బంది వచ్చినట్లుంది.

'ఏందోయి, ఏమయింది జ్వరమా! అడిగాను.

'నాన్నా! నా సంగతిమీరెరగరా? ఎలావుండే వాడిని వూర్లో. యెన్ని మేడలు కట్టాను? నా పని మీకేం క్రొత్తకాదు. సరి అదంతా ఓకల ఇప్పుడంతా సంవత్సరం అయింది. నిండా చితికి పోయాను. కూచుని తింటే గుళ్ళుగోపురాలు కరిగిపోతాయి. ఇలా అయి పోయాను. మరేంకాదు నీ చేత్తో యిందులో ఏం చెప్పను తలో పావలా అర్ధ రూపాయి ఇప్పిస్తున్నారు మొన్న జగ్గారావు లేడు అతటో పూట భోజనం పెట్టించాడు. ఉ ఎలాంటోడు బాగుపడిపోనాడు మన లాంటోళ్ళకి కాలంరాదు, కొడుకున్నాడంటే ఆలంజకి లొంగిపోనాడు ఆలా వెర్రిగా వాగేస్తున్నాడు వీరయ్య.

రోల్డు గోల్డు ఫ్రేము–నల్లద్దాలు బుగ్గ మీసాలు రెండం చులవాణీ భుజం మీద ఖద్దరు పంచ కళ్ళీలలాల్చి ముందు బ్రహ్మం వెనకా పదికుంది మేస్త్రీలు–ఆడ మగా–కూలీలో పది మంది. ఇది వీరబ్రహ్మం అవతారం – అది పూర్వం.

నాకు నిజంగా జాలి వేసింది. ఎన్ని కంట్రాక్టులు, ఎంత కోపం, ఎంత చిరాకు, అంతా అర్జన తోటి రక్తపుష్టితో పాటు కొట్టుకుపోయినట్టున్నాయి. అతనిఅసలు ఆస్తి అహంకారం మాత్రం పోలేదు. అందుకే జగ్గారావు గాడు ఏకవచన ప్రయోగం! చేశాడు ఓ పూట తిండి పెట్టించాడట.

ఏదో యిచ్చి పంపేయాలి. ఇచ్చినా వీడు మనల్ని గౌరవించేది అంతే–ఇవ్వకపోతే తిడతాడేమో కూడా!! 'ఇదిగో యీ రూపాయి తీసుకో' అందించాను. పుచ్చుకుంటక ఆలోచించాడు. పుచ్చుకొని ఆలోచించాడు. కదలకుండా చాలా శంకగా చూచాడు, చూస్తున్నాడు.

వెళ్ళవో బ్రహ్మం–మరో మాటెప్పుడేనా ఆలోచించు అనేశాను ఇక వెళ్ళవచ్చు అని.

నాన్నా! ఈ రూపాయి నీకిదో లెఖ్ఖకాదు. నాకు యిదివరకైతే అంతే.

ముష్టికి రాలేదు–గ్రహించాలి, నువ్వైనా పిలిచి కనిపెట్టాలి. ఎవడో ముష్టి వెధవ–అడేపోతాడన్నట్టు రూపాయి పారేస్తే సరిపోతుందా? నేనేం నీ దగ్గర దాచలేదు అనుకో. ఓపూట మందు డబ్బులిస్తావనుకున్నాను. ఏటి కెలవు 'వెళ్ళవోయ్ వెళ్ళు', గట్టిగానే అనేశాను. ఆగ్రహం నాకాగలేదు–రొప్పుతూ పోమ్మన్నాను. అసలు చిత్రం ఏమిటంటే ఎప్పుడేనా నీవు అంతేకదా! బాగున్న రోజులలో నీ యింట్లో పార్టీ యిచ్చారం. గ్లాసులు డీ కొట్టింది మరీ మజా చేసుకున్నాం. కులం, మతం, అన్ని మట్టిగడ్డ బ్రదర్! అని మరీ అన్నావే. మనిషికి మనిషి అదరణ–ఆహ్వానం, ఆనందం అన్నీ దేనితో వచ్చాయో దేనితో పోయాయో–తెలిసినదా? నా త్రోవ నీ త్రోవ ఒకటే నడకా–అంతే అర్జనా అంతే కాలం నన్ను కాటేసింది. నిన్నింకా వెయ్యలేదు. అంతేగదా యింత తేడా రూపాయితో తేల్చేస్తావటా అని నన్ను తిట్టినట్టు బాధలేచింది. నా మనస్సు పిచ్చెక్కింది. రౌద్రం పెల్లుబికింది.

వెళ్ళిపోయిన వీరయ్యేం అనుకున్నాడో!?

వాడికి నాకూ తేడా ఏంవిటి?

పనిలో పోటీకూడా వుండేది. ఈనాడింత పెద్ద కంట్రాక్టర్నయానంటే ఓర్పుంది నాకు, నేర్పుంది నాకు, అని పని పుచ్చుకున్న వారి మెచ్చుకోలుంది. వీరబ్రహ్మం పట్టి వీరయ్య అయిపోయాడు.

అప్పయ్యని నేను అప్పలస్వామి నాయుడుగారి నయ్యాను. ఇంత పూర్తిపేరుతో ఈ రెండోందల్కి రకీదుంది. ఇప్పుడే గుమాస్తా తెచ్చాడు.

వీరయ్య జాగ్రత్త హెచ్చరికిచ్చాడు. జోదాలు తగ్గించేస్తాను. అనుకున్నాను నిజం!!

★